# మనం
## నల్లగొండ
### సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం | 19 | అక్టోబర్ | 2026 | పేజీలు 11 | www.manamepaper.com






ఆశ్వయుజ మాసంలో దుర్గాష్టమి రోజు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా జరుపుకునే బతుకమ్మ పండుగలో చివరి రోజు అర్ధరాత్రి వరకు బతుకమ్మలతో తెలంగాణ ఆడబిడ్డలు ఆడిపాడారు. బతుకమ్మలను బరువెక్కిన గుండెతో నిమజ్జనం చేస్తూ.. పోయిరా బతుకమ్మ.. మళ్లీ రావమ్మా అంటూ సాగనంపారు.

# తీరొక్క పూలతో పుడమి మురియంగా..

## ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

### అర్ధరాత్రి వరకు ఆడిపాడిన మహిళలు

### పోయిరా బతుకమ్మ.. మళ్లీ రావమ్మా అంటూ బతుకమ్మ నిమజ్జనం

నల్లగొండ జిల్లాకేంద్రంలో బతుకమ్మ ఎత్తుకొస్తున్న చిన్నారి

సద్దుల బతుకమ్మ వేడుకలకు ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు హాజరై విజయవంతం చేశారు. సూర్యాపేటలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి హాజరు కాగా.. నకిరేకల్‌లో వేముల వీరేశం, నల్లగొండ జిల్లా కేంద్రంలో కలెక్టర్ వేడుకలకు హాజరై ఘనంగా నిర్వహించారు. మహిళా అధికారులు సైతం రంగుల చీరలతో అలంకరించుకొని ఉత్సాహంగా బుతకమ్మ ఆడిపాడారు.

- లోపలి పేజీల్లో..



నేరేడుచర్లలో బతుకమ్మ ఆడుతున్న మహిళాలు

# కాంగ్రెస్ నిర్లక్ష్యంతోనే రాష్ట్రంలో కరువు

## విద్యుత్, సాగునీటి సమస్యలకు ప్రభుత్వ వైఫల్యమే కారణం

### మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

2




కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన చేతకావడం లేదని, ఏం చేయాలో దిక్కుతోచక చేతులెత్తేసే పరిస్థితి నెలకొందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి విమర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రులు ప్రజా సమస్యలను పరిష్కరించడంపై కాకుండా అవినీతి, వాటాల వ్యవహారాలపైనే దృష్టి సారిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులకు ఎల్‌నినో కారణం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రధాన కారణమని అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితులపై మీడియా సమావేశం నిర్వహించారు.

- సూర్యాపేట, అక్టోబర్ 18 (మనం ప్రప్రతినిధి)



11

## సాయిసన్నిధిలో వైభవంగా దుర్గాదేవి అవతార వేడుకలు

# కాంగ్రెస్ నిర్లక్ష్యంతోనే రాష్ట్రంలో కరువు

మొదటి పేజీ తరువాయి

సూర్యాపేట, అక్టోబర్ 18 (మనం ప్రతినిధి): ఈ సందర్భంగా మాట్లాడుతూ కృష్ణా, గోదావరి జలాలను వినియోగించుకోవడంలో వైఫల్యం తెలంగాణ నుంచి నీళ్లు పారిపోతుంటే ఆంధ్రప్రదేశ్ ప్రయోజనం పొందుతోందని జగదీష్ రెడ్డి ఆరోపించారు. ఇప్పటివరకు కృష్ణా నదిలో తెలంగాణకు అందుబాటులో ఉన్న నీటిలో 18 టీఎంసీలు కూడా వినియోగించుకోలేదని పేర్కొన్నారు. కన్నెపల్లి పంపుహౌస్‌ను ప్రారంభిస్తే చెరువులు నిండేవని, రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులు నీటితో కళకళలాడేవని గోదావరి నుంచి 250 టీఎంసీల నీటిని ఎత్తిపోసుకునే అవకాశం ఉండేదని అన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో కరువు పరిస్థితులు లేకుండా సాగునీటి రంగాన్ని అభివృద్ధి చేశామని, కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిందని తెలిపారు.

### ఎల్‌నినోపై ముందస్తు సమాచారం ఉన్నా చర్యలు శూన్యం

ఎల్‌నినో ప్రభావం ఉండవచ్చని నిపుణులు ఏడాది ముందుగానే హెచ్చరించినప్పటికీ ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు రూపొందించడంలో విఫలమైందని విమర్శించారు. కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు తగిన చర్యలు తీసుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సుందిళ్ల, అన్నారం ప్రాజెక్టులను వినియోగంలోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

### విద్యుత్ రంగం నిర్వీర్యం

కేసీఆర్ హయాంలో తెలంగాణలో నిరంతర విద్యుత్ సరఫరాకు ప్రాధాన్యమిచ్చామని, ప్రస్తుతం విద్యుత్, సాగునీటి సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని జగదీష్ రెడ్డి అన్నారు. యాదాద్రి విద్యుత్ కేంద్రం విషయంలో ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు వాస్తవాలకు విరుద్ధంగా ఉన్నాయని ఆరోపించారు. అధికారుల తప్పిదాలు ఉంటే వెంటనే వివరణ కోరుతూ చర్యలు తీసుకోవచ్చని, అందుకు బదులుగా ఉద్యోగులను బాధ్యులుగా చూపే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. సింగరేణి సంస్థను బద్నాం చేస్తున్నారు. ప్రైవేటు బొగ్గు సంస్థల నుంచి వచ్చే కమీషన్లకు ఆశపడి సింగరేణి సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై జగదీష్ రెడ్డి ఆరోపణలు చేశారు. రాష్ట్ర వనరులను సమర్థంగా వినియోగించుకుండా ఇతర రాష్ట్రాలకు ప్రయోజనం చేకూర్చేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు.

### చేతకాకపోతే బాధ్యతలు అప్పగించండి

విద్యుత్, సాగునీటి సరఫరాను సమర్థంగా నిర్వహించడం ప్రభుత్వానికి చేతకాకపోతే తమకు బాధ్యతలు అప్పగించాలని, వాటిని ఎలా అందించాలో నిరూపిస్తామని జగదీష్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను ఉద్యోగులు, అన్ని రంగాల ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే గతంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పునరుద్ధరిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బడుగు లింగయ్య యాదవ్. మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ అన్నపూర్ణ. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్. మాజీ మార్కెట్ చైర్మన్ వై వెంకటేశ్వర్లు. మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్. జిల్లా నాయకులు ఉప్పల ఆనంద్ జీడి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# కొండమడుగులో భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు

### పీఏసీఎస్ వైస్ చైర్మన్ వాకిటి చంద్రశేఖర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు

**ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం**



బీబీనగర్: అక్టోబర్18, (మనం న్యూస్) : మండలంలోని కొండమడుగు గ్రామంలో శ్రీ దుర్గామాత ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గామాత నవరాత్రోత్సవాల్లో పీఏసీఎస్ వైస్ చైర్మన్ వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, సతీమణి శ్రీలత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు, బీబీనగర్ మండల మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు నూతనంగా ఎన్నికైన పీఏసీఎస్ వైస్ చైర్మన్ గా వాకిటి చంద్రశేఖర్ రెడ్డి దంపతులను సత్కరించారు. అనంతరం గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, కొండమడుగు గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొండమడుగులో ప్రణీతాపింగల్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం

బీబీనగర్: అక్టోబర్18, (మనం న్యూస్) : మండలంలోని కొండమడుగు గ్రామంలో శ్రీ దుర్గామాత ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గత 17 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న దుర్గామాత నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారి ప్రత్యేక అలంకరణను దర్శించుకొని, ప్రత్యేక పూజల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బీబీనగర్ మండల మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. అనంతరం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నదానం చేశారు. నవరాత్రోత్సవాల సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పీఏసీఎస్ వైస్ చైర్మన్ వాకిటి చంద్రశేఖర్ రెడ్డిని గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, కొండమడుగు గ్రామ సర్పంచ్ పాండు, ఉపసర్పంచ్ శ్రీధర్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, శ్రీ దుర్గామాత ఉత్సవ సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యానగర్ పార్క్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ

### పాల్గొన్న సింగం రామ్మోహన్ కుటుంబ సభ్యులు



నల్గొండ –అక్టోబర్ 18 ( మనం న్యూస్) : నల్లగొండ పట్టణంలోని విద్యానగర్ కాలనీలో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సింగం రామ్మోహన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సింగం రామ్మోహన్,లక్ష్మి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వారి కోడలు అనుష పాల్గొన్నారు.



# ఘనంగా అహోరాత్ర కుంకుమార్చన

మేళ్లచెరువు అక్టోబర్ 18 మనం న్యూస్ : స్థానిక వనదుర్గ అమ్మవారి దేవస్థానం లో 28 వ దసరా ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఎనిమిదవ రోజు ఆదివారం అమ్మవారు మహిషాసురమర్దిని దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి త్రిశతి పూజ, చండీ మహావిద్య, రాజ్యశ్యామల, దశమహావిద్య, పారాయణలు ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అహోరాత్ర కుంకుమార్చన ఈరోజు ఉదయం నుంచి రేపు ఉదయం వరకు ఆపకుండా కుంకుమార్చన నిర్వహించనున్నారు. చండీ నవవర్ణార్చనా అనంతరం శతచండి విశ్వశాంతి, మహాయాగం, తదుపరి మహా అన్నదానం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం మహిళలు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. అమ్మవారికి శ్రీచక్రార్చన, మంత్రపుష్ప నీరాజనం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. ఇట్టి కార్యక్రమాలు బ్రహ్మ శ్రీ వేద మూర్తులు కొంకపాక రాధాకృష్ణ మూర్తి, సీతాకుమారి, భాను కిరణ్ శర్మ, సాయి శర్మ, రామకృష్ణ శర్మ, దీపక్ శర్మ మరియు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు..

# సొంత నిధులతో బతుకమ్మ ఘాట్ ఏర్పాటు

### సర్పంచ్ దంపతులకు సన్మానం

ఆత్మకూర్ ఎస్ అక్టోబర్ 18 మనం న్యూస్ : మండల పరిధిలోని తుమ్మలపెన్ పహాడ్ గ్రామంలో మహిళల సౌకర్యార్థం సొంత నిధులతో రూ.10 లక్షలు వెచ్చించి బతుకమ్మ ఘాట్‌ను ఏర్పాటు చేసిన గ్రామ సర్పంచ్ ఒగ్గు జానకమ్మ వెంకన్న దంపతులను మన తెలంగాణ విలేకరి వట్టికూటి సైదులు గౌడ్ ఘనంగా సన్మానించారు. గ్రామంలో మహిళలు బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకునేందుకు, బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు అనువుగా ఘాట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రజా అవసరాలను గుర్తించి సొంత నిధులతో గ్రామాభివృద్ధికి ముందుకు రావడం ఇతర ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. ప్రజల సంక్షేమం, గ్రామాభివృద్ధే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని, మహిళలకు ఉపయోగపడేలా బతుకమ్మ ఘాట్‌ను ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న సర్పంచ్ ఒగ్గు జానకమ్మ వెంకన్న దంపతులను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. బతుకమ్మ ప్రాంగణంలో గ్రామ పెద్దలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# దుర్గా దేవి అలంకరణలో శ్రీ విజయ దుర్గాదేవి

## అత్యంత వైభవంగా చండీ హోమం



నేరేడుచర్ల అక్టోబర్ 18 మనం న్యూస్ : శ్రీదేవి నవరాత్రి దసరా వేడుకలలో శ్రీ విజయ దుర్గాదేవి అమ్మవారు శ్రీ దుర్గా దేవి అలంకరణలో ఆదివారం దర్శనమిచ్చారు. నేరేడుచర్ల పట్టణంలోగల శ్రీ విజయదుర్గ దేవి ఆలయం,శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయంలో ఎనిమిదవ రోజు శ్రీ దేవీ నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. శ్రీ విజయ దుర్గా దేవి ఆలయంలో దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని అగ్ని ప్రతిష్ఠ ఆవాహిత దేవతా సహిత శ్రీ చండి సప్త శత హోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయాలు భక్తులతో సందడిగామారాయి. ఆలయ అర్చకులు మొ లుగుశ్రీనివాసా చార్యులు, ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు కుంకుమ పూజ నిర్వహించారు. నేరేడుచర్ల పట్టణంతో పాటు మండలంలోని పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలకు చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు..దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా,అమ్మవారి దర్శనం కనులారా తిలకించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ కమిటీ చైర్మన్ కొనతం ఆదిరెడ్డి, కొనతం చిన్న వెంకటరెడ్డి, హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు దంపతులు నాగండ్ల శ్రీధర్, కొనతం కృష్ణారెడ్డి, సూరిబాబు, నోముల మల్లేశం, ఆకారపు వెంకటేశ్వర్లు, తాళ్ల సురేష్ రెడ్డి,గణేష్ రెడ్డి, సంకల మద్ది సత్యనారాయణ రెడ్డి, స్వామి, సురేష్,మెడిసిన మెట్ల శివ, కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్, బెల్లంకొండ శేఖర్, కొనతం రామిరెడ్డి, కొనతం శ్రీనివాస్ రెడ్డి దంపతులు, గరినే సతీష్, బాలెన సైదులు, మచ్చ శ్రీను దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## దసరా వేడుకల్లో అన్నదానం

నేరేడుచర్ల అక్టోబర్ 18 మనం న్యూస్ : దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నేరేడుచర్ల పురపాలక పరిధిలోని ఆటో నగర్ భవాని యూత్ ఆధ్వర్యం లో ఆదివారం అన్న ప్రసాదం పంపిణీ చేశారు. 14వ వార్డు ఆటోనగర్ పరిధిలో భవాని యూత్ సరికొప్పుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ గోపాల్ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ వెంకటరెడ్డి , మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు, కౌన్సిలర్ లు దొండపాటి అప్పి రెడ్డి, విజయలక్ష్మి నాగేశ్వరావు, బొలిశెట్టి లక్ష్మయ్య, కొణతం మంజుల, యరవ లక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు పొనుగోటి శోభ, షేక్ మొగలాబి, హుస్సేన్, మాజీ సర్పంచ్ కొనతం సత్యనారాయణ రెడ్డి, టీచర్ వెంకట్ రెడ్డి,కొణతం నాగిరెడ్డి, వేమూరి నారాయణ ఆకారపు వెంకటేశ్వర్లు, లింగయ్య యాదవ్, గురవయ్య, కృష్ణ (కిట్టు )పాల్వాయి కృష్ణమూర్తి, కమిటీ సభ్యులు చిగుర్ల సాయిరాజ్ కొమరాజు నరేష్ తలారి సతీష్ గోడిశాల సురేష్ బొజ్జ ఉదయ్ గుర్రం సైదులు గంట నగేష్ మణి తదితరులు భవాని మాల స్వాములు,భక్తులు పాల్గొన్నారు..

# గొర్రెల బీమా పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలి

**గొర్రెల పెంపకందారుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోము రమేష్ కురుమ డిమాండ్**

**పెంపకందారుడిపై రూ.13 భారం.. మిగతా రూ.75 ప్రభుత్వమే చెల్లించాలి**



బీబీనగర్: అక్టోబర్18, (మనం న్యూస్) : గొర్రెలు, మేకల పెంపకందారులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రవేశపెట్టిన బీమా పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని గొర్రెల పెంపకందారుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోము రమేష్ కురుమ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కరీంనగర్, మహబూబ్నగర్ జిల్లాల్లో ప్రారంభించిన ఈ పథకాన్ని యాదాద్రి భువనగిరి జిల్లాతో పాటు అన్ని జిల్లాలకు విస్తరించి, అర్హులైన ప్రతి గొర్రెలు, మేకల పెంపకందారుడికి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ బీమా పథకం కింద ఒక్కో గొర్రె లేదా మేకకు ఏడాదికి రూ.88 ప్రీమియం చెల్లించాల్సి ఉండగా, అందులో రూ.75 ప్రభుత్వమే భరిస్తుందని, పెంపకందారుడు కేవలం రూ.13 మాత్రమే చెల్లించాల్సి ఉ ంటుందని తెలిపారు. మొత్తం ప్రీమియంలో సుమారు 85 శాతం ప్రభుత్వమే భరించడం పశుపోషకులకు ఎంతో ఊరటనిచ్చే అంశమని పేర్కొన్నారు. గొర్రెలు, మేకలు మృత్యువాత పడితే ఆ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచేలా బీమా పథకం ఉపయోగపడుతుందని సోము రమేష్ కురుమ అన్నారు. అనారోగ్యం, ప్రమాదాలు, ఇతర అనివార్య కారణాలతో జీవాలు చనిపోవడం వల్ల గొర్రెల పెంపకందారులు పెట్టుబడిని కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గొర్రెల పెంపకమే జీవనాధారంగా చేసుకున్న కుటుంబాలకు ఇలాంటి నష్టాలు కోలుకోలేని భారంగా మారుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి బీమా పథకాన్ని అన్ని జిల్లాల్లో అమలు చేయాలని, అర్హులైన పెంపకందారులందరికీ బీమా రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గొర్రెల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న గొర్రెల కాపరుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని సోము రమేష్ కురుమ డిమాండ్ చేశారు.



## కులవృత్తిదారులకు నూతన వస్త్రాల పంపిణీ

నాగారం, అక్టోబర్ 18, మనం న్యూస్ : బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకుని నాగారం గ్రామ సర్పంచ్ గుంటకండ్ల రామచంద్రారెడ్డి గ్రామ సంప్రదాయం ప్రకారం కులవృత్తుల వారికి నూతన వస్త్రాలను పంపిణీ చేశారు.పండుగల సందర్భంగా గ్రామంలోని కులవృత్తుల వారిని గౌరవిస్తూ వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ సమాజంలో కులవృత్తుల వారి సేవలు కీలకమని, వారి కృషి గ్రామీణ జీవన విధానంలో ప్రత్యేక స్థానం కలిగి ఉందని పేర్కొన్నారు. పండుగలను అందరూ సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిప్పలపల్లి సోమయ్య,కుంభం కరుణాకర్,ఉపసర్పంచ్ వంగూరి అంజి యాదవ్, కోడూరి సోమయ్య,యాదగిరి,సాలయ్య,సోమనర్సి,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# రిపోర్టర్ వెంకన్నకు బుసిరెడ్డి పరామర్శ



త్రిపురారం అక్టోబర్ 18 మనం న్యూస్ : త్రిపురారం మండలం, అంజనపల్లి గ్రామ వాస్తవ్యులు అయినటువంటి కీ.శే గుండెపూరి రాములమ్మ పరమపదించారని తెలుసుకుని వారి కుటుంబానికి అంత్యక్రి యలు అనంతరం ఆత్మబంధు(భోజనాలు) పంపించడం జరిగింది. శనివారం రోజు వారి స్వగృహానికి వెళ్లి మరీ ప్రభ వెంకన్న ని పరామర్శించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ రెడ్డి,బాబుసాయిపేట మాజీ సర్పంచ్ కలగాని శ్రావణ్ కుమార్, నెల్లికల్ మాజీ సర్పంచ్ పమ్మి జనార్ధన్ రెడ్డి,నందికొండ మున్సిపాలిటీ బి.ఆర్.యస్ కంటెస్టెడ్ కౌన్సిలర్ చంద్రమౌళి నాయక్,దేవరాయ సత్యనారాయణ,పల్లపు శ్రీనివాస్,కలకొండ వెంకటేశ్వర్లు,యస్.వెంకటాచారి,మదుపు కృష్ణ,వంగూరి నరసింహ, వంగూరి సైదయ్య, కందుల ఎల్లయ్య,పద్మ రామయ్య, పాకల నాగయ్య, గ్యార రవి, వంగూరి రాంబాబు,పద్మ వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు సబ్బు బలరాం రెడ్డి, మాజీ వైస్ సర్పంచ్ బైరు సైదారావు,పామోజు రామాచారి, లాల్ సింగ్ నాయక్,గోపగాని మట్టయ్య, శ్రీను, వేణు మరియు అంజనపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.



## దుర్గమ్మ తల్లి దయతో అందరూ బాగుండాలి

**వాలీబాల్ పోటీలు ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్ సందీప్ రెడ్డి**

నేరేడుచర్ల అక్టోబర్ 18 మనం న్యూస్ : దుర్గమ్మ తల్లి దీవెనలతో అందరూ బాగుండాలని కోరుకుంటూ దసరా ఉత్సవాలలో వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆదివారం వాదిబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ ని ముఖ్యఅతిథిగా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి ,9 వ వార్డు కౌన్సిలర్ ఇంజమూరి శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ టీం సతీష్ వర్మ గోపాల్ అఖిల్ నాయుడు సతీష్ దుర్గాప్రసాద్ వేణు తదితరులు పాల్గొన్నారు.



# అన్నదానాలు పుణ్య కార్యాలు

## డా.బ్రహ్మం, కమిటీ సభ్యులు చేస్తున్న కార్యక్రమాలు ప్రశంసనీయం

కోదాడ, అక్టోబర్ 18(మనం న్యూస్):అన్నదానం మహా పుణ్యకార్యమని, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం మానవత్వానికి ప్రతీక అని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు అన్నారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కోదాడ నయా నగర్‌లోని జ్యోతి అపార్ట్‌మెంట్ 15 వ వార్డు లో దుర్గామాత విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మల్లీశ్వరితో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు. దేవీ నవరాత్రుల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాత కాటేపల్లి నరసింహారావు సేవలను వారు కొనియాడారు. దాతలు ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలకు చేయూతనివ్వడం సమాజానికి ఆదర్శమని తెలిపారు. నయా నగర్ జ్యోతి అపార్ట్‌మెంట్ ఏరియా వాసులు నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. డాక్టర్ బ్రహ్మం ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ నిర్వహిస్తున్న పూజలు, అన్నదానం వంటి కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందిస్తున్నాయని కొనియాడారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు, స్థానికులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.కమిటీ చైర్మన్ డాక్టర్ బ్రహ్మం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లీశ్వరి, స్థానిక కౌన్సిలర్ షఫీ, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, స్థానిక మాజీ కౌన్సిలర్ చందర్ రావు , మహా అన్న దాతలు కాటేపల్లి సావిత్రమ్మ నరసింహారావు, స్వాతి కృష్ణ నరేష్, లక్ష్మీ రాధిక, లక్ష్మీ నారాయణ, స్థానిక ఉత్సవ కమిటీ సభ్యులు, మాజీ కౌన్సిలర్ లు, పలు పార్టీల నాయకులు ఉన్నారు.

# పాలపిట్ట మన ప్రకృతి సంపద

## దాన్ని కాపాడడం మన బాధ్యత : కోదాడ అటవీ శాఖ




కోదాడ, అక్టోబర్ 18(మనం న్యూస్): పక్షుల సంరక్షణే పర్యావరణ పరిరక్షణకు తొలి అడుగు! పాలపిట్టకు రక్షణ.. ప్రకృతికి సంరక్షణ! ప్రకృతికి నేస్తం పాలపిట్ట.. దాని రక్షణ మనందరి బాధ్యత! పాలపిట్టను కాపాడితేనే.. ప్రకృతి సమతుల్యతకు తోడ్పాటు అని కోదాడ అటవీ శాఖ వారు వినూత్నంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు మాట్లాడుతూ పాలపిట్టలను దేవాలయాలలో పంచరాలలో బంధించొద్దని అలా బంధించితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పాలపిట్టను ఎగరనిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం వాటిని బంధించడం చట్టవిరోధమని వారు అన్నారు. పాలపిట్టను ప్రేమిద్దాం – జీవవైవిధ్యాన్ని కాపాడుదాం, పక్షుల కోసం చెట్లు పెంచుదాం – ప్రకృతికి ప్రాణం పోద్దాం, ప్రకృతిని కాపాడటం మన కర్తవ్యం – పాలపిట్టను రక్షించడం మన బాధ్యత, పాలపిట్టకు రక్షణ కల్పిద్దాం –పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవుదాం, పక్షులు లేని ప్రకృతి బోసిపోతుంది –జీవవైవిధ్యం లేని భూమి జీవం కోల్పోతుంది, పాలపిట్ట మన సంస్కృతికి ప్రతీక... ప్రకృతి సమతుల్యతకు సహాయకారి... దాని సంరక్షణ మనందరి బాధ్యత అని అన్నారు. ప్రజలలో అవగాహన కల్పించడానికి వాల్ పోస్టర్స్ రూపంలో స్టిక్కర్లు అంటించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.

# అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటు నమోదు చేసుకోవాలి

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయమే లక్ష్యం గా పనిచేయాలి

### ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్



త్రిపురారం అక్టోబర్ 18 మనం న్యూస్ : ఆదివారం త్రిపురారం మండలం బొర్రాయిపాలెం గ్రామంలో లో ఐద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం పార్టీ శ్రేణులకు, యువకులకు ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియపై దిశానిర్దేశం చేశారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరి ఓటు నమోదు జరిగేలా నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సమన్వయంతో చురుగ్గా పనిచేయాలని పిలుపునిచ్చారు.రిటైర్డ్ ఉద్యోగులు,ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు,వైద్యులు, ఇతర అర్హులైన పట్టభద్రులను గుర్తించి,వారిని నేరుగా కలిసి ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు. అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు పూర్తయ్యే వరకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఇంటింటికీ వెళ్లి కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న అర్హులైన పట్టభద్రులు దసరా సెలవుల సందర్భంగా స్వగ్రామాలకు వచ్చే అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని,వారిని సంప్రదించి ఓటు నమోదు చేసుకునేలా నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగాలని రాంచందర్ నాయక్ పిలుపునిచ్చారు.ప్రతి అర్హుడైన పట్టభద్రుడిని గుర్తించి ఓటు నమోదు చేయించే బాధ్యతను పార్టీ శ్రేణులు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు చేయించడమే లక్ష్యంగా బీఆర్ఎస్ శ్రేణులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాయినబోయిన పుల్లయ్య, యాదవ్ బిట్టు నరసయ్య,కత్తి వెంకటేశ్వర్లు,కత్తి భాస్కర్, తంగేళ్లపల్లి అశ్విన్,మొండికత్తి శీను,కొండేటి శీను,దానాతు జాను,కలకొండ రాకేష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గా మాత ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

## మహా అన్నదానం ప్రారంభించిన కౌన్సిలర్ కోటిరెడ్డి



కోదాడ, అక్టోబర్ 18(మనం న్యూస్): దుర్గా మాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని 19 వార్డు కౌన్సిలర్ కొల్లా కోటిరెడ్డి ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అన్ని వేళలా అందిస్తానని, భక్తి భావంతో నిర్వహించే పూజా కార్యక్రమాలు, అన్నదానాలు సమాజంలో ఐక్యతను, సేవా భావాన్ని పెంపొందిస్తాయన్నారు. అన్నదానం మహోన్నతమైన పుణ్యకార్యమని, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కంటే గొప్ప సేవ మరొకటి లేదని పేర్కొన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని భవానినగర్ వినాయక గుడి వెనక గ్రౌండ్ లో దుర్గా మాత విగ్రహం వద్ద స్థానిక కౌన్సిలర్ కొల్లా కోటిరెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. పండుగలు, ఆధ్యాత్మిక ఉత్సవాలు ప్రజల మధ్య సోదరభావాన్ని పెంపొందించడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. భక్తిశ్రద్ధలతో దుర్గా మాతను ఆరాధిస్తూ ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రత్యేక గుర్తింపు అని అన్నారు. కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ సీటు సాధించిన వెరోనికాకు సత్కారం

కోదాడ, అక్టోబర్ 18(మనం న్యూస్): నీట్ పరీక్షల్లో జాతీయ స్థాయి ర్యాంకు సాధించి ఎంబీబీఎస్ లో ప్రభుత్వ సీటు పొందిన చిరంజీవి వెరోనికాను సంఘం తరపున ఘనంగా సన్మానించారు. నడిగూడెం మండలం మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు కుమార్తె అయిన వెరోనికా నీట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ ర్యాంకు సాధించడం పట్ల సంఘ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో పాస్టర్, వారియర్స్ బృందం కలిసి వెరోనికాను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం పాస్టర్ గ యేసయ్య మాట్లాడుతూ, వెరోనికాను ఆదర్శంగా తీసుకుని సంఘంలోని యువతీ యువకులంతా బాగా చదువుకొని, వారి వారి రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు.రాబోయే కాలంలో వెరోనికా గొప్ప డాక్టర్ గా పేరు తెచ్చుకోవాలని, సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షిస్తూ పాస్టర్ ప్రత్యేక ప్రార్థన చేసి ఆమెను దీవించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, యువత, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నాడు వెలవెల.. నేడు కళకళ!

## కోదాడ సంత అభివృద్ధిలో సరికొత్త మైలురాయి

**సంత రూపురేఖల్లో మార్పు**
**వ్యాపార వర్గాల్లో కొత్త ఆశలు**

**కోదాడ సంతకు కొత్త ఊపు అభివృద్ధితో పెరుగుతున్న ఆకర్షణ**

**సందడిగా మారిన సంత అభివృద్ధి దిశగా మరో అడుగు**

**మారిన సంత ముఖచిత్రం అభివృద్ధిపై ప్రజల్లో చర్చ**

**చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్**





కోదాడ, అక్టోబర్ 18(మనం న్యూస్): సంత అభివృద్ధి అంటే వ్యాపారం పెరుగుదల ఒకటే కాదు.. వ్యాపారికి భరోసా వినియోగదారుడికి సౌకర్యం కలగడం కోదాడ సంతలో ప్రస్తుతం జరిగిన అభివృద్ధి ఏమిటి (రోడ్లు షెడ్లు, పారిశుద్ధ్యం, తాగునీరు వ్యాపారుల సౌకర్యాలు లేదా ఇతర మార్పులతో కలకలలాడుతుంది.కోదాడ సంత అభివృద్ధిలో తనదైన శైలిలో మార్క్ చూపిస్తున్న మార్కెట్ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్

**సంత అభివృద్ధిపై తనదైన శైలిలో ప్రత్యేక దృష్టి**

దళారుల వ్యవస్థకు చైర్పర్సన్ గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి అడ్డుకట్ట వేసిన చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్.. సింప్లిసిటీ ఎలాంటి ఆర్భాటాలు లేకుండా తన వంతుగా సంత అభివృద్ధికి కృషి చేస్తూ వస్తూ.. మార్కెట్ లాభాల బాటలో ముందుకు నడిపిస్తున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ తనకు అప్పజెప్పిన బాధ్యతలను.. సక్రమంగా నిర్వహించాలని సంత లో ఎక్కడ అవినీతి లేకుండా నీతి నిజాయితీగా పనిచేయాలని ఉద్దేశంతో సంతను అభివృద్ధి పథంలో ముందుకు తెలుసు వెళ్తున్నామని తిరుపతమ్మ సుధీర్ తెలిపారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు. తనకచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని సంకల్పంతో సంత అభివృద్ధి కోసం ఎన్ని ఇబ్బందులు ఉన్నా సరే ముందు సంతలో ఉన్న లోటుపాట్లను తెలుసుకొని రైతులకు వ్యాపారస్తులకు అందుబాటులో ఉంటూ వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తన వంతుగా సంతను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు.




**సంతలో మౌలిక సదుపాయాల కల్పన**

సంతలో వారి యొక్క పశువులను తోలుకొని వచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా టాయిలెట్స్ వాటర్ స్పెషలిటీ పశువులు తడవకుండా షెడ్లు ఇతరత్రా సౌకర్యాలు అన్ని రైతులకు కల్పించామని అన్నారు. మహిళలకు ప్రత్యేకమైన సౌకర్యాలు కూడా కల్పిస్తున్నామని ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరికి సంతలో మౌలిక సదు-పాయాలు కల్పిస్తున్నామని రైతులు వాటిని వినియోగించుకుంటూ సంతలో వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుకుంటున్నారని అన్నారు.

**సంతలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ**

సంతలో పారిశుద్ధ్యం పనులు నిర్వహించడానికి వర్కర్స్ ని బట్టి ఏ రోజుకి ఆ రోజు సంతలో ఎక్కడ పారిశుద్ధ్యం కనబడకుండా నీటుగా ఉంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని అన్నారు.

**రైతులకు ఏర్పాటుచేసిన షెడ్స్ రైతుల అవసరాలకు మాత్రమే**

వర్షాకాలం సమయంలో రైతుల పశువులు తడవకుండా షెడ్స్ ఏర్పాటు చేసినారు. ఆ షెడ్లను రైతుల అవసరాల నిమిత్తం రైతులు వాడుకుంటున్నారు గతంలో ఆ షెడ్లలో ప్రైవేటు వ్యక్తులు ఉండేవారని వారిని అరికట్టి రైతుల అవసరాల నిమిత్తమే ఆ షెడ్లను రైతులను వాడుకుంటున్నారని అన్నారు.

**దళారీ వ్యవస్థకు పూర్తిస్థాయిలో చెక్**

సంత అభివృద్ధిని పూర్తిగా నిర్వీర్యం చేసి ఎక్కడ వేసిన గొంగడి లెక్క ఉన్న సంతను నేడు తాగునీటికి ఇబ్బంది లేకుండా పరిశుభ్రంగా ఉంచుతూ దందాలు లేకుండా బెదిరింపులు లేకుండా పిసి వసూలు లేకుండా చేసి నేరుగా రైతులకు వ్యాపారస్తులు సంతకు వచ్చి కొనుగోలు అమ్మకాలు చేసే విధంగా వ్యాపారస్తులు రైతులను అడిగి వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్వయంగా వారితోనే పాలకవర్గ సభ్యులతో చర్చించి మంచి నిర్ణయాలు తీసుకుంటున్నారు రహదారులకు చెస్ కట్టుకునే విషయం లో కఠినమైన నిర్ణయాలు తీసుకుంటూ రైతులతో వ్యాపారస్తులతో శభాష్ అనిపించుకుంటున్నారు నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు చేసే వ్యాపారస్తుల వాహనాలు కట్టే చేస్ విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా స్వయంగా రాత్రి పగలు చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీ చేస్తూ సంత ఆదాయానికి గండి పడకుండా సంత ఆదాయాన్ని పెంచడానికి అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సలహాలు సూచనల సహకారంతో మహిళా చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సు-ధీర్ పాలకవర్గ సభ్యులు సంబంధిత సిబ్బందితో సహకారంతో అందరిని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని (మనం) ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు.

# అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

**ఆడపడుచుల ఆటపాటలతో మార్మోగిన అన్నారం**

**సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి**



తుంగతుర్తి: అక్టోబర్ 18, ( మనం న్యూస్) : మండల పరిధిలోని అన్నారం గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఆదివారం సాయంత్రం కన్నులపండువగా, ఘనంగా జరిగాయి. గ్రామంలోని ఆడపడుచులు, మహిళలు సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబై, రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను చేతబూని వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామ పురవీధుల్లో బతుకమ్మలతో మహిళల సందడి, ఆటపాటలు, కోలాటాలతో పండుగ వాతావరణం నెలకొంది. పూల పరిమళాలతో పాటు మహిళల పాటలు గ్రామమంతా మార్మోగాయి. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాలతో తిలకించారు. ఈ సందర్భంగా అన్నారం గ్రామ సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి -- మంగమ్మ గ్రామ ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, మన మట్టితో ముడిపడిన సంస్కృతి-- సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. "పూలను పేర్చి బతుకమ్మను తయారు చేయడం మాత్రమే కాదు. మనసులను కలిపి, బంధాలను బలపరచి, గ్రామంలో సంతోషాన్ని పంచుకోవడమే బతుకమ్మ పండుగ ప్రత్యేకత" అని సర్పంచ్ అన్నారు. బతుకమ్మ వేడుకలు గ్రామంలో మహిళల ఐక్యతకు, తెలంగాణ సంస్కృతి వైభవానికి అద్దం పట్టాయి. పండుగ ముగింపు వేళ బతుకమ్మలను నిమజ్జనం చేస్తూ మహిళలు సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ బతుకమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించారు. అన్నారం గ్రామంలో సద్దుల బతుకమ్మ సంబరాలు మధుర జ్ఞాపకంగా నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ దొంగరి శ్రీనివాస్, వార్డు సభ్యులు బింగి వెంకటేశ్వర్లు, బల్లెం ప్రవీణ్, మరికంటి శ్యాం ప్రసాద్, సుకన్య, లావణ్య, జానకమ్మ, ఉమా, లలిత, సోమయ్య, లింగయ్య, చిరంజీవి, తదితరులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# అనుమానస్పద స్థితిలో యువకుడు మృతి

తుంగతుర్తి: అక్టోబర్ 18, ( మనం న్యూస్) : అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కొత్తగూడెం టోల్ ప్లాజా వద్ద శనివారం రాత్రి చోటు చేసుకుంది, స్థానిక ఎస్సై ఆర్ క్రాంతి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్తగూడెం గ్రామానికి చెందిన కంచం సందీప్(28) అనే వ్యక్తి అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందినట్లు సమాచారం తమకు అందిందని తెలిపారు, ఈయన జాతీయ రహదారి కొత్తగూడెం గ్రామ సమీపంలో గల ఉన్న టోల్గేట్ వద్ద డబ్బా ఏర్పాటు చేసుకుని చిరు వ్యాపారం చేస్తున్నట్లు తెలిపారు, ఈ మేరకు సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని పరిశీలించారు, మృతదేహానికి సంబంధించిన చట్టపరమైన ప్రక్రియలను చేపట్టి, మృతికి గల కారణాలను నిర్ధారించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు, అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా సాక్షుల వాంగ్మూలాలు సేకరించడం, డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం సహాయంతో అవసరమైన ఆధారాలను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు, ఈ ఘటనపై నిర్ధారణ కాని వార్తలు, వదంతులను ప్రచారం చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు, మృతుడికి ఇద్దరు సంతానం ఉన్నట్లు తెలిపారు, త్వరలో నిందితులను పట్టుకుని చట్టరీత్యా శిక్షించనున్నట్లు తెలిపారు

# గొర్రెల మార్కెట్‌యార్డులో సంత ప్రారంభం



చౌటుప్పల్, అక్టోబర్ 18(మనం న్యూస్) : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో కొంత కాలంగా నిర్మాణం పూర్తయి పెండింగ్‌లో ఉన్న గొర్రెల మార్కెట్ యార్డులో సంత ఆదివారం ప్రారంభమై గొర్రెలు, మేకల క్రయవిక్రయాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం యూనియన్ డైరెక్టర్ బండారు నర్సింహా మాట్లాడారు. గొర్రెల మార్కెట్ యార్డు 2021లో మంజూరై నిర్మాణం పూర్తి చేసుకోగా 2024లో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రారంభించారని తెలిపారు. జీవాల క్రయవిక్రయాలు జరుగకుండా కొంత కాలంగా కాలయాపన కావడం జరిగిందన్నారు. 50 లక్షల రూపాయలతో నిర్మాణం చేసిన గొర్రెలు, మేకల మార్కెట్ యార్డులో సంత ప్రారంభించి క్రయవిక్రయాలు నిర్వహించినట్లు తెలిపారు. మార్కెట్ యార్డు ప్రారంభానికి సహకరించిన చౌటుప్పల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావనిరమేష్‌గౌడ్, పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ చౌటుప్పల్ మండల అధ్యక్ష, కార్యదర్శులు భీమనగోని బాలరాజు, కొండె శ్రీశైలం, మున్సిపల్ కన్వీనర్ గుణమోని అయిలయ్య, నాయకులు గజ్జి పాండు, గడగోటి జంగయ్య, జెనిగల శ్రీశైలం, తోటకూరి శ్రీశైలం, మార్గం నర్సింహా, చెవెల్లి వెంకటేశం, ఎర్రగోని జంగయ్య, ముద్దం వెంకటేశం, నెల్లికంటి నర్సింహా, పెంపకందారులు పాల్గొన్నారు.

# గౌరమ్మ తల్లితో బతుకమ్మను పేర్చి.. భక్తిశ్రద్ధలతో వేడుకలు

**వేడుకలో పాల్గొన్న జడ్పీ మాజీ చైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు**

తుంగతుర్తి :అక్టోబర్ 18, (మనం న్యూస్) : సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు కుటుంబ సభ్యులతో కలిసి గౌరమ్మ తల్లితో బతుకమ్మను పేర్చి భక్తిశ్రద్ధలతో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మను అలంకరించి గౌరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు, ఆడపడుచులు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. గౌరమ్మ తల్లి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని కోరుకున్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మ చుట్టూ పాటలు పాడుతూ ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు. తెలంగాణ పల్లెల్లో పూల పండుగ సందడి నెలకొంది.





# రాఘవాపురంలో దుర్గామాతకు గోలి పింగళి రెడ్డి పూజలు

బీబీనగర్: అక్టోబర్18, (మనం న్యూస్) : మండలంలోని రాఘవాపురం గ్రామంలో నిర్వహిస్తున్న దుర్గామాత ఉత్సవాల సందర్భంగా ఆదివారం అమ్మవారిని దర్శించుకోవడానికి విచ్చేసిన రాష్ట్ర నాయకులు గోలి పింగళి రెడ్డిని గ్రామ సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు న్యాలపట్ల అజయ్, గ్రామ శాఖ అధ్యక్షులు మేకల కుమారస్వామి, కోర్ని పాండు, అక్బర్‌తో పాటు హనుమాన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.





# బాతరాజు వెంకటేష్ కుటుంబానికి ఆర్థికసాయం

చౌటుప్పల్, అక్టోబర్ 18(మనం న్యూస్) : చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ కార్యకర్త బాతరాజు వెంకటేష్ ఇటీవల గుండెపోటుతో మరణించారు. ఆదివారం చౌటుప్పల్ మండల కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షులు బొడిగె ఆనంద్‌గౌడ్ బాతరాజు వెంకటేష్ కుటుంబానికి ఐదువేల రూపాయలతోపాటు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆనంద్‌గౌడ్ మాట్లాడారు. బాతరాజు వెంకటేష్ గ్రామంలో కాంగ్రెస్‌పార్టీలో చురుకుగా పనిచేసేవారని కొనియాడారు. వెంకటేష్ కుటుంబానికి కాంగ్రెస్‌పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చెవెల్లి శివకృష్ణ, బొడిగె గణేశ్‌గౌడ్, దేశగోని రమేష్‌యాదవ్, చీకూరి ప్రవీణ్‌గౌడ్, దేశగోని సురేష్‌యాదవ్, యాట వెంకటేశ్, బాతరాజు కృష్ణ, రమేష్ పాల్గొన్నారు.



# ఘనంగా సద్దుల బతుకమ్మ

తిరుమలగిరి అక్టోబర్ 18, (మనం న్యూస్) : సద్దుల బతుకమ్మ పండుగను గ్రామాల్లో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మను అలంకరించి గౌరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బతుకమ్మ పండుగను మహిళలు, ఆడపడుచులు ఆనందోత్సవాలతో సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మ చుట్టూ పాటలు పాడుతూ ఆడుతూ ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు. తెలంగాణ పల్లెల్లో పూల పండుగ అందరు జరుపుకొని అనంతరం నిమజ్జనం చేశారు.

# ఆకట్టుకున్న బతుకమ్మ సంబురాలు

**శివాజీ నగర్ సన్ షైన్ పాఠశాల వద్ద ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు!**



చండూర్, అక్టోబర్ 18 (మనం న్యూస్) : తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను పురస్కరించుకుని, చండూరు మున్సిపాలిటీ పరిధిలోని శివాజీ నగర్ సన్ షైన్ పాఠశాల వద్ద సద్దుల బతుకమ్మ వేడుకలను అత్యంత ఘనంగా మరియు వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు స్థానిక మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి, ఉత్సాహంగా పండుగను జరుపుకున్నారు. పూలతో అందంగా తీర్చిదిద్దిన బతుకమ్మలను మధ్యలో ఉంచి, మహిళలు చుట్టూ తిరుగుతూ గౌరమ్మ పాటలు పాడుతూ చేసిన ఆటపాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. అలాగే, చిన్నారులు ప్రదర్శించిన కోలాటాలు వేడుకలకు మరింత శోభను తెచ్చాయి. ఈ సంబరాలు పాఠశాల ప్రాంగణాన్ని పల్లె వాతావరణాన్ని తలపించేలా చేశాయి. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ డైరెక్టర్ కోడి సుష్మ, 7వ వార్డు కౌన్సిలర్ కోడి వెంకన్న తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేసి వేడుకల్లో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిని, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. మహిళలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.



# దేవీ నవరాత్రుల్లో భాగంగా అన్నదానం



అనంతగిరి అక్టోబర్ 18 (మనం న్యూస్) : మండల పరిధిలోని వాయిల సింగవరం గ్రామంలో యువశక్తి యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆదివారం అమ్మవారి సన్నిధిలో భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.నవరాత్రుల్లో భాగంగా 8 వ రోజు అమ్మవారు శ్రీ దుర్గా దేవి అవతారంలో అలంకరించి జంగిలి సతీష్ఢ మా దంపతుల చే ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మహా అన్నదాన కార్యక్రమానికి పలువురు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే యువశక్తి ఉత్సవ కమిటీ దేవీ నవరాత్రుల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారి దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు మాజీ ఎంపీపీ చుందూరి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ వెంపటి వెంకటేశ్వరరావు, వెంకన్న, నాగరాజు, నాగేశ్వరరావు, నరేష్, వెంకన్న, సైదులు వీరబాబు, రాములు,వీరబాబు, నరసింహారావు, రఘు, రామారావు పవన్ గ్రామ ప్రజలు యువత మహిళలు చిన్నారులు దుర్గ మాలధరణ భక్తులు అయ్యప్ప భక్తులు యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు!

**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ**

**ఉపసర్పంచ్ ఉగిడి సత్యనారాయణ**

మాడుగులపల్లి, అక్టోబర్ 18 (మనం న్యూస్) : నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం గజాలాపురం గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆడపడుచులు ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ ఉగిడి సత్యనారాయణ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ పూలను పూజించే ఈ పండుగ మహిళల ఐక్యతకు, మన సంస్కృతి గొప్పతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. భావితరాలకు మన పండుగల విశిష్టతను తెలియజేస్తూ సంప్రదాయాలను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## శివాలయంలో ఆడపడుచుల బతుకమ్మ సంబరాలు

**ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రత్యేక పూజలు**

**మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు**

మాడుగులపల్లి, అక్టోబర్ 18 (మనం న్యూస్) : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల పరిధిలోని కుక్కడం గ్రామ శివాలయంలో ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహిస్తూ మహిళలు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. బతుకమ్మ పాటలు, ఆటపాటలతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. ఈ సందర్భంగా ఆలయ పూజారి మహిళలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బతుకమ్మ పండుగను నిర్వహించుకునేందుకు ప్రత్యేకంగా లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన సౌకర్యాలు కల్పించారు. ఆడపడుచుల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఏర్పాట్లు చేయడం పట్ల గ్రామ మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి మాట్లాడుతూ. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు ప్రతీక అని పేర్కొన్నారు. వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి పూజించడం ప్రకృతిపై మనకున్న ప్రేమకు నిదర్శనమని అన్నారు. తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయాన్ని భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. మహిళలంతా ఐకమత్యంతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే గొప్ప వేడుక అని, ఇలాంటి పండుగలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం ద్వారా గ్రామీణ ఐక్యత మరింత బలపడుతుందని ఆయన అన్నారు.



# పూల పండుగకు పల్లె పరవశం

**కుక్కడంలో సద్దుల బతుకమ్మ సంబరాలు!**

**సీపీఎం వార్డు సభ్యులు బొంగర్ల మౌనిక, బీఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులు బొంగర్ల మధులత ఆధ్వర్యంలో వేడుకలు**

**రంగురంగుల పూలతో బతుకమ్మల అలంకరణ..**

**ఆడపడుచుల ఆటపాటలతో మార్మోగిన గ్రామం**

**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టిన పూల పండుగ**

ప్రకృతి ఆరాధనలో మునిగిన మహిళలు

మాడుగులపల్లి, అక్టోబర్ 18 (మనం న్యూస్) : పూలన్నీ ఒక్కచోట చేరితే బతుకమ్మ.. ఆడపడుచులంతా ఒక్కచోట చేరితే పండుగ సందడి! తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామంలో అంబరాన్నంటాయి. పూల పరిమళాలు.. సంప్రదాయ పాటలు.. ఆడపడుచుల ఆటపాటలతో గ్రామమంతా పండుగ శోభను సంతరించుకుంది. ప్రకృతిని పూజిస్తూ, మహిళల ఐక్యతను చాటుతూ నిర్వహించిన ఈ వేడుకలు గ్రామ ప్రజల్లో ఆనందోత్సాహాలను నింపాయి.

### వార్డు సభ్యుల ఆధ్వర్యంలో వైభవంగా వేడుకలు

కుక్కడం గ్రామానికి చెందిన సీపీఎం రెండో వార్డు సభ్యురాలు బొంగర్ల మౌనిక మల్లయ్య, బీఆర్ఎస్ పార్టీ మూడో వార్డు సభ్యురాలు బొంగర్ల మధులత చక్రపాణి ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి వేడుకల్లో పాల్గొన్నారు. సంప్రదాయబద్ధంగా బతుకమ్మకు పూజలు నిర్వహించి, చప్పట్లతో లయబద్ధంగా పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు.

### ప్రకృతి ఒడిలో పూల పూజ.. తెలంగాణ సంస్కృతికి ప్రతిరూపం

బతుకమ్మ పండుగ కేవలం పూలతో చేసే వేడుక మాత్రమే కాదు.. ప్రకృతిని ఆరాధించే తెలంగాణ ప్రజల జీవన సంస్కృతికి ప్రతిబింబం. వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి పూజించడం ద్వారా ప్రకృతి పట్ల తమకున్న గౌరవాన్ని మహిళలు చాటిచెప్పారు. తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయం మహిళల ఐక్యతకు, కుటుంబాల సంతోషానికి, గ్రామీణ సంస్కృతి పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తోంది.

### తరతరాలకు అందించాల్సిన పూల పండుగ

తెలంగాణ ప్రత్యేకతను ప్రపంచానికి చాటిచెప్పే బతుకమ్మ పండుగ సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత. పూలతో బతుకమ్మలను పేర్చి, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడం ద్వారా అమ్మవారి ఆశీస్సులు పొందాలని మహిళలు ఆకాంక్షించారు. ఇలాంటి పండుగలు గ్రామాల్లో సామరస్యాన్ని పెంపొందించడంతోపాటు మన సంస్కృతి, సంప్రదాయాలపై యువతకు అవగాహన కల్పిస్తాయని వేడుకల సందర్భంగా పేర్కొన్నారు.

### ఆటపాటలతో పల్లెలో పండుగ కళ

కుక్కడం గ్రామంలో మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని బతుకమ్మ చుట్టూ చేరి పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తి, ప్రకృతి ఆరాధన, మహిళల ఐక్యత కలగలిసిన ఈ పూల పండుగ గ్రామంలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నింపింది. తెలంగాణ సంస్కృతి వైభవాన్ని ప్రతిబింబిస్తూ కుక్కడంలో సద్దుల బతుకమ్మ వేడుకలు కన్నుల పండువగా సాగాయి.

# ఎన్నారై దంపతుల మహోన్నత దాతృత్వం.. అందరికీ ఆదర్శం

**10లక్షల వ్యయంతో ప్రైమరీ పాఠశాలకు తరగతి గది నిర్మాణం**



అనంతగిరి అక్టోబర్ 18 (మనం న్యూస్): చదువు విలువ తెలిసిన దాతలు,సమాజంపై బాధ్యతతో చేసే సహాయం ఎంతోమంది భవిష్యత్తుకు వెలుగునిస్తుంది.అందుకు నిదర్శనంగా ఎన్నారై డా.పుందరి,సుందరి దంపతుల దాతృత్వం నిలుస్తోంది.వారు మండలంలోని త్రిపురవరం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో సుమారు 10లక్షల రూపాయల సొంత ఖర్చుతో తరగతి గదిని నిర్మిస్తున్నారు.త్రిపురవరం ప్రైమరీ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది.ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో నమ్మకం పెరగడంతో అడ్మిషన్లు పెరిగాయి.దీంతో తరగతి గదుల కొరత తీవ్రంగా ఉ ండడంతో ఈ విషయాన్ని స్థానిక సర్పంచ్ మాదాసు జ్యోతి కృష్ణ ద్వారా తెలుసుకున్న ఎన్నారై దంపతులు డా.పుందరి,సుందరి దంపతులు మానవతా దృక్పథంతో వెంటనే స్పందించారు.విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో 10లక్షల రూపాయలతో ఒక అదనపు తరగతి గది నిర్మాణాన్ని తమ సొంత నిధులతో చేపట్టారు.తమ సొంత గ్రామం కాకపోయినప్పటికీ,విద్యా సేవే పరమావధిగా భావించి వారు చేస్తున్న ఈ సహాయం పట్ల అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.నాణ్యమైన నిర్మాణ సామగ్రితో,అన్ని వసతులతో తరగతి గది నిర్మాణం జరుగుతోంది.పనులు శరవేగంగా సాగుతున్నాయి.తరగతి గది నిర్మాణ శంకుస్థాపనకు విచ్చేసిన ఎన్నారై దంపతులు డా.పుందరి,సుందరి దంపతులను విద్యార్థులు,గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. పూలమాలలు శాలువాలతో వారిని సత్కరించారు. విద్యార్థులు ఆనందంతో వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎన్నారై దంపతులను స్థానిక సర్పంచ్ మాదాసు జ్యోతి కృష్ణ,మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు.వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఇలా దాతలు ముందుకు రావడం నిజంగా అభినందనీయమని,వీరి సేవలు ఇతరులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు అందరూ చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరసింహారావు వార్డు సభ్యులు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# దసరా వస్తే ఫ్లెక్సీల గొడవలు!

**అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారా అధికారులు?**

**ఫ్లెక్సీల తొలగింపుపై వివాదం.. మున్సిపల్ అధికారుల తీరుపై ప్రతిపక్షాల ఆగ్రహం**



దేవరకొండ అక్టోబర్17(మనం న్యూస్) : దేవరకొండ పట్టణంలో దసరా పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు రాజకీయ వివాదానికి దారితీశాయి. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఫొటోలతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను మున్సిపల్ అధికారులు తొలగించడంతో బీఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, అధికారుల మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నట్లు తెలిసింది. ఈ ఘటనతో పట్టణంలో రాజకీయ వేడి పెరిగింది. ఫ్లెక్సీల తొలగింపు విషయంలో మున్సిపల్ యంత్రాంగం వ్యవహరించిన తీరుపై ప్రతిపక్ష నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

**అధికార పార్టీకి ఒక న్యాయం.. ప్రతిపక్షాలకు మరో న్యాయమా?**

పట్టణంలో ఫ్లెక్సీల ఏర్పాటు, తొలగింపు విషయంలో మున్సిపల్ అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నారా? లేక అధికార పార్టీ నాయకులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నారా? అనే ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో చర్చకు వస్తున్నాయి. నిబంధనలు అందరికీ సమానంగా వర్తింపజేయాలని, ఒక పార్టీకి చెందిన ఫ్లెక్సీలను తొలగిస్తే ఇతర పార్టీల ఫ్లెక్సీల విషయంలోనూ అదే విధానాన్ని అనుసరించాలని ప్రతిపక్ష నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అయితే, ఫ్లెక్సీల తొలగింపునకు అధికారులు పేర్కొన్న కారణాలు, అనుమతులపై పూర్తి వివరాలు వెల్లడికావాల్సి ఉంది. నిబంధనల ఉల్లంఘన జరిగితే రాజకీయాలకు అతీతంగా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి పక్షపాతానికి తావివ్వకూడదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

**పట్టణంలో పారిశుద్ధ్యం అధ్వానం.. పట్టించుకునే వారేరీ?**

మరోవైపు దేవరకొండ పట్టణంలోని పలు వార్డుల్లో పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ప్రతిపక్ష పార్టీ కౌన్సిలర్లు ఆరోపిస్తున్నారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్ వంటి సమస్యలపై మున్సిపల్ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా తగిన స్పందన లేదని వారు విమర్శిస్తున్నారు. పండుగ వేళ ప్రజలకు అవసరమైన పారిశుద్ధ్య చర్యలు చేపట్టడంలోనూ నిర్లక్ష్యం కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధుల్లో పేరుకుపోతున్న చెత్త, వీధికుక్కలు, పందుల సంచారంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పండుగను సైతం అపరిశుభ్ర వాతావరణంలో జరుపుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ప్రతిపక్ష కౌన్సిలర్లు పేర్కొంటున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాల్సిన అధికారులు ఫ్లెక్సీల తొలగింపు విషయంలో చూపుతున్న చొరవను పారిశుద్ధ్య సమస్యల పరిష్కారంలోనూ చూపాలని వారు కోరుతున్నారు.

**ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి**

పండుగల సమయంలో రాజకీయ ఆధిపత్య ప్రదర్శనల కంటే ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం మున్సిపల్ యంత్రాంగం ప్రధాన బాధ్యత. ఫ్లెక్సీల ఏర్పాటుకు సంబంధించిన నిబంధనలను అన్ని పార్టీలకు సమానంగా అమలు చేయడంతో పాటు పట్టణంలోని పారిశుద్ధ్యం, డ్రైనేజీ, తాగునీరు, వీధికుక్కలు, పందుల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఫ్లెక్సీల వివాదంపై అధికారులు స్పష్టత ఇవ్వడంతో పాటు, పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతారా? లేక రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణలకే ఈ వ్యవహారం పరిమితమవుతుందా? అనేది వేచి చూడాల్సి ఉంది.





## తెలంగాణ సాంస్కృతిక ప్రతీక బతుకమ్మ

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణాటి విద్యాసాగర్**

చండూర్, ఆగస్టు 18 (మనం న్యూస్) : చండూర్ శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్నాటి విద్యాసాగర్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బతుకమ్మ ఉత్సవాలు తెలంగాణ సంస్కృతికి సజీవ ప్రతీక అని తెలిపారు. మన రాష్ట్రంలో ఆడపడుచులు అందరూ గౌరీదేవి అంశగా భావించి, రంగురంగుల పూలతో బతుకమ్మలను తీర్చిదిద్ది భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు జరుపుకుంటారని పేర్కొన్నారు. అమ్మవారికి సేవ చేసే అదృష్టం దక్కడం తనకు దక్కిన గొప్ప వరమని ఆయన ఈ సందర్భంగా భావోద్వేగంతో తెలిపారు. పూజా కార్యక్రమాల అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు మరియు పద్మశాలి సంఘం నాయకులు కర్నాటి విద్యాసాగర్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుర్రం బిక్షమయ్య, గౌరవ అధ్యక్షులు పులిపాటి ప్రసన్న, చండూరు మాజీ సర్పంచ్ కోడిగిరి బాబు, మార్కండేశ్వర స్వామి ఉభయ దేవాలయ కమిటీ అధ్యక్షులు రావిరాల నగేష్, చేనేత సహకార సంఘం అధ్యక్షులు పున్న ధర్మేందర్, సహకార సంఘం డైరెక్టర్ జూలూరు వెంకటేశం పద్మశాలి సంఘం నాయకులు గంజి వెంకటేశం ( బూతు ), పున్న సైదులు తిరందాస్ శ్రీనివాసులు, కేశవులు యువజన సంఘం సభ్యులు స్థానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు



## ధర్మాపురంలో ఎమ్మెల్సీ నమోదు కేంద్రం ప్రారంభం

**అర్హత కలిగిన ప్రతి ఓటరుగా నమోదు చేసుకోవాలి**

**కాంగ్రెస్ జిల్లా నాయకులు గాయం సురేందర్ రెడ్డి**

**మండల నాయకురాలు సుంకరి సుజాత**

**రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని అధిక మెజార్టీ గెలిపించాలి**

పెన్ పహాడ్ అక్టోబర్ 18 (మనం న్యూస్): మండలంలోని ధర్మపురం గ్రామంలో ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కేంద్రాన్ని గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు గాయం సురేందర్ రెడ్డి, మండల నాయకురాలు సుంకరి సుజాత ఆదివారం ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్, పట్టభద్రులై అర్హత కలిగిన ప్రతి ఓటర్ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాశీరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఓటర్ నమోదు కోసం గ్రామంలో లేకుండా వేరు వేరు చోట్ల విద్యను అభ్యసిస్తూ ఉద్యోగాలు చేస్తూ నివాసీ ఉంటున్న ఓటర్లను రప్పించి ఓటు హక్కు నమోదు చేసుకునేలా వారికి నాయకులు కార్యకర్తలు తెలియజేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బొల్లికొండ మనోహర్, నాయకులు గుండు పెద్ద వెంకన్న, చిన్న వెంకన్న, కోక హుస్సేన్, దొంగరి కనకయ్య, పిట్టల రామకృష్ణ, పొడిశెట్టి జనార్ధన్, నారాయణరెడ్డి, ముక్కెర విక్రమ్, లెనిన్, మాతంగి వినోద్,పొడిశెట్టి సైదులు, తదితరులు పాల్గొన్నారు.





## సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

సూర్యాపేట అక్టోబర్ 18 (మనం ప్రతినిధి) : జిల్లా కేంద్రంలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు. పట్టణంలోని రైతు బజార్, సద్దుల చెరువు మినీ ట్యాంక్ బండ్ వద్ద జరిగిన బతుకమ్మ వేడుకలలో ఆయన పాల్గొని తెలంగాణ ఆడపడుచులందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున సెల్ఫీలు దిగి సందడి చేశారు. అనంతరం ఆయన సతీమణి గుంటకండ్ల సునీత, కుమారుడు వేమన్ రెడ్డి లతో కలిసి బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ వేడుకల్లో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ , మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, మాజీ మార్కెట్ చైర్మన్ ఉప్పల లలిత ఆనంద్, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజీ జడ్పీటీసీ జీడీ బిక్షం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అంగిరేకుల నాగార్జున, కౌన్సిలర్లు తాహెర్, ఈద ప్రవీణ్, సైదులు, సందీప్ లతో పాటు మాజీ కౌన్సిలర్లు, మహిళా నాయకురాళ్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోయిరా బతుకమ్మ..పోయిరావమ్మా

### ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

### సాంప్రదాయ బద్ధంగా వేడుకలు నిర్వహించిన మహిళలు

**వివిధ గ్రామాల్లో బతుకమ్మ వేడుకల్లో మహిళ సర్పంచులు**



పెన్ పహాడ్ అక్టోబర్ 18 (మనం న్యూస్): మహిళలకు ఎంతో ప్రీతికరమైన బతుకమ్మ పండుగ వేడుకల్లో భాగంగా చివరి రోజు ఆదివారం సద్దల బతుకమ్మ వేడుకలను మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మహిళలు సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు బతుకమ్మలను పేర్చేందుకు మహిళలు గత రెండు రోజుల నుండి వివిధ రకాల పూలను సేకరించి వివిధ రంగులను అద్ది బతుకమ్మలుగా పేర్చి భాజ భజంత్రీల నడుమ గ్రామంలో ఊరేగింపుతో ఆలయాల వద్దకు చేరుకొని పోయిరా బతుకమ్మ.. పోయిరావమ్మా.. అంటూ పాటలు పాడి నృత్యాలు చేశారు వారి ఆటపాట సూపర్ లను ఆకట్టుకుంది చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు బతుకమ్మలను పేర్చి నిమజ్జనానికి ముందు పురోహితుల చేత గౌరమ్మ పూజ నిర్వహించి అనంతరం ఎంతో భక్తిశ్రద్ధలతో పేర్చిన బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేశారు దీంతో బతుకమ్మ పండుగ వేడుకలు ముగిశాయి గ్రామాల్లోని మహిళ సర్పంచులు బతుకమ్మ వేడుకల్లో పాల్గొని మహిళల్లో ఆనందోత్సవాలను నింపారు ఈ బతుకమ్మ వేడుకలను గ్రామాల్లోని ప్రజలు మహిళలు చిన్న పెద్ద తేడా లేకుండా వీక్షించారు మండలంలోని అనంతారం, లింగాల, దూపహాడ్ గ్రామాల సర్పంచులు మామిడి శోభ శ్రీనివాస్,గార్లపాటి స్వర్ణ శ్రీనివాస్ రెడ్డి,కమలమ్మ సైదులు మహిళలతో కలిసి బతుకమ్మలను పేర్చి ఆనందోత్సవాల మధ్య వేడుకలను నిర్వహించారు లింగాల గ్రామంలో బతుకమ్మలను అద్భుతంగా పేర్చిన మహిళలను గుర్తించి బహుమతులను అందించారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## రాయరావుపేటలో అమ్మవారి పూజల్లో పాల్గొన్న పీఏసీఎస్ చైర్మన్ శ్యామ్ గౌడ్



బీబీనగర్: అక్టోబర్18, (మనం న్యూస్) : మండలంలోని రాయరావుపేట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నెలకొల్పిన అమ్మవారి మండపంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్, కమిటీ సభ్యులు శ్యామ్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొర్రా రమేష్, ఉప సర్పంచ్ యర్కల శివ గౌడ్, మాజీ ఎంపీటీసీ మన్నె బాలరాజు, పీఏసీఎస్ డైరెక్టర్ రంగోళ్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బొర్రా గండయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ దేవస్థానం కమిటీ చైర్మన్ కలకొండ ప్రకాష్, జటోజి బ్రహ్మాచారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగోల సతీష్, అమ్మవారి ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

### తీరక్క పూలతో బతుకమ్మ ల అలంకరణ

**బతుకమ్మ ఆటపాటలతో తెలంగాణ సాంప్రదాయం ఎగిసి పడింది..**

నేరేడుచర్ల అక్టోబర్ 18 మనం న్యూస్ : తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల వైభవాన్ని చాటిచెబుతూ ఆదివారం నేరేడుచర్ల పట్టణంలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలు, సాంప్రదాయ దుస్తుల్లో మహిళల సందడి,బతుకమ్మ ఆట పాటలతో పట్టణంలోని పలు ప్రాంతాలు పండుగ శోభను సంతరించుకున్నాయి. శ్రీ విజయ దుర్గా ఆలయంలో రెండో వార్డు విద్యానగర్ రామాలయం ఆవరణ, పాటు వివిధ ప్రాంతాల్లో మహిళలు బతుకమ్మ వేడుకలను సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు.రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను మధ్యలో ఉంచి మహిళలు, యువతులు వాటి చుట్టూ చేరి సాంప్రదాయ పాటలు పాడుతూ కోలాటాలు ఆడారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు,ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ రాష్ట్ర సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రత్యేక గుర్తింపును తీసుకొస్తోంది. పూలసోయగాలతో పట్టణమంతా కలపలలాడింది. అనంతరం బతుకమ్మలను నీటిలో వదిలేసి మహిళలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమాలలో మహిళలు ప్రజా ప్రతినిధులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## మార్కండేశ్వర ఆలయంలో సద్దుల బతుకమ్మ

చండూరు, అక్టోబర్ 18 (మనం న్యూస్): చండూరు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో సద్దుల బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా, కోలాహలంగా జరిగాయి. ప్రకృతి సిద్ధంగా లభించే తంగేడు, జిల్లేడు, గునుగు, చామంతి, బంతి వంటి రంగురంగుల పూలతో మహిళలు ఎంతో నిమగ్నతతో బతుకమ్మలను అందంగా తీర్చిదిద్దారు. పట్టుచీరలు, సాంప్రదాయ దుస్తుల్లో ముస్తాబై మహిళలు పెద్ద ఎత్తున దేవాలయ ప్రాంగణానికి తరలివచ్చారు. వేడుకల్లో భాగంగా ముందుగా గౌరీదేవికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మల చుట్టూ చప్పట్లతో , సాంప్రదాయ పాటలు పాడుతూ, కోలాటాలతో ఆడిపాడారు. చండూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జరిగే బతుకమ్మ వేడుకలకు సుబ్రహ్మణ్యస్వామి దేవాలయ ప్రాంగణంలో మహిళలకు, ప్రజలకుఎలాంటి అసౌకర్యం కలగకుండా మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆలయ ప్రాంగణంలో విద్యుత్ కాంతులు, తాగునీరు వంటి అన్ని మౌలిక వసతులను సమకూర్చి, వేడుకలు ప్రశాంతంగా జరిగేలా తగిన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమం చండూరులో పండుగ వాతావరణాన్ని తీసుకువచ్చింది.



# అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలి



ఆత్మకూర్ ఎస్ అక్టోబర్ 18 మనం న్యూస్ : ఖమ్మం- నల్లగొండ- వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ ఓటును నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని ఏపూర్ గ్రామంలో పట్టాభద్రుల ఓటర్ నమోదు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ...పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో సమర్థవంతంగా వినిపించేందుకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమన్నారు. అర్హులైన పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఓటరు నమోదు కోసం ఓటర్ ఐడీ, ఆధార్ కార్డు, డిగ్రీ లేదా గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్, పాస్‌పోర్టు సైజు ఫోటో, మొబైల్ నంబర్ అవసరమని తెలిపారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు వెంటనే నమోదు చేసుకోవడంతోపాటు, తమ పరిసరాల్లోని ఇతర పట్టభద్రులను కూడా ఓటరుగా నమోదు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ రాజేష్ నాయక్, ఏపూర్ సర్పంచ్ కల్లేపల్లి చంద్రమోహన్, గ్రామ శాఖ అధ్యక్షుడు బుడిగ లింగయ్య, కాంగ్రెస్ నాయకులు గోపగాని సత్యం, సత్యనారాయణరెడ్డి నవిలే మురళి వీరబోయిన సతీష్, కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఫణిగిరిలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

నాగారం,అక్టోబర్ 18, మనం న్యూస్ : నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తుల్లో వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ,ఆటపాటలతో సందడి చేశారు.గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, మహిళలంతా కలిసి సాంప్రదాయబద్ధంగా బతుకమ్మను జరుపుకున్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు,ఐక్యతకు, పూల పండుగ వైభవానికి ఈ వేడుకలు ప్రతీకగా నిలిచాయి. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ పండుగలను ఐకమత్యంతో నిర్వహించుకోవడం అభినందనీయమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

# పాల్వాయిగూడెంలో భారీ కొండచిలువ కలకలం

**బతుకమ్మ ఆడుతున్న మహిళల సమీపంలో ప్రత్యక్షం.. భయాందోళన**



బీబీనగర్: అక్టోబర్18, (మనం న్యూస్) : మండలంలోని పాల్వాయిగూడెం గ్రామంలో జక్కుల సురేష్ ఇంటి పరిసరాల్లో భారీ కొండచిలువ కనిపించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. బతుకమ్మ ఆడుతున్న మహిళలకు సమీపంలోనే కొండచిలువ కనిపించడంతో వారు భయంతో ఆందోళన చెందారు. వెంటనే అప్రమత్తమైన స్థానికులు కొండచిలువను చంపేయడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక వార్డు సభ్యులు మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో పిచ్చి మొక్కలు, పొదలు పెరగకుండా చూసుకోవాలని, పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పాములు, ఇతర విషపూరిత జీవులు సంచరించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.



## దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

**లింగాలలో వైభవంగా చండీహోమం..**

**అమ్మవారికి వెండి కడియం బహుకరణ**

పెన్ పహాడ్ అక్టోబర్ 18 (మనం న్యూస్):దేవి శరన్ నవరాత్రోత్సవాల్లో భాగంగా వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ ఆదివారం శ్రీ దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చింది గత ఎనిమిది రోజులుగా దేవీ నవరాత్రుల ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి మండలంలోని లింగాల గ్రామంలో శ్రీ కనకదుర్గ దేవాలయంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ చైర్మన్ కేసిరెడ్డి కోటిరెడ్డి,కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మాలధారణ చేసిన స్వాముల చేత స్థానిక పురోహితులు ఇరువంటి సత్యనారాయణ శర్మ చేతుల మీదుగా చండీ హోమాన్ని వైభవంగా నిర్వహించారు యెహోవంలో దుర్గాదేవి, నంది, హనుమంతుని స్వరూపాలు దర్శనమిచ్చాయి అమ్మవారి నామస్మరణతో ఆలయం ప్రాంగణం మార్మోగింది నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కాసవారిగూడెం వాస్తవ్యులు కాసా పుష్పలత రవి దంపతులు అమ్మవారికి వెండి కడియాన్ని బహుకరించారు అదేవిధంగా అనేకమంది భక్తులు వస్తు ధన రూపంలో తమ సహాయ సహకారాలను అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గార్లపాటి స్వర్ణ శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు, మాలధారణ స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లాలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

**హాజరైన కలెక్టర్ బి చంద్రశేఖర్**

నలగొండ అక్టోబర్ 18 (మనం ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం అయన ఎన్జీ కళాశాల మైదానంలో విద్య ,అటవీ, ఆర్ అండ్ బి,తదితర శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరై బతుకమ్మలకు పూజలు నిర్వహించి బతుకమ్మ వేడుకలలో పల్గోన్నారు. అనంతరం మాట్లాడుతూ బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా జిల్లా కేంద్రంతో పాటు, అన్ని గ్రామాలు ,మండలాలు, రెవెన్యూ డివిజన్లలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని, బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభమైన మొదటి రోజు నుండి చివరి వరకు ప్రతిరోజు నాలుగైదు జిల్లా శాఖల ఆధ్వర్యంలో ఎన్జీ కళాశాల మైదానంలో ఉత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించడమే కాకుండా ప్రజలు స్వచ్ఛందంగా నిర్వహించుకోవడం సంతోషమని, అన్ని మున్సిపాలిటీలలో కూడా ఈ సంవత్సరం బతుకమ్మ ఉత్సవాలు వైభవంగా నిర్వహించారని తెలిపారు .చివరి రోజు సద్దుల బతుకమ్మ ఉత్సవాలలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని బతుకమ్మ ఉత్సవాలను విజయవంతం చేశారని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తో పాటు, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు . నల్గొండ ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, డిఇఓ సుశీంద్రరావు, ఆర్ అండ్ బి ,అటవీ శాఖ అధికారులు, తదితరులు ఉన్నారు.




## ఘనంగా సద్దుల బతుకమ్మ

భూదాన్ పోచంపల్లి అక్టోబర్ 18(మనం న్యూస్) : తెలంగాణ సాంప్రదాయాలు సాంస్కృతిని చాటి చెప్పే సద్దుల బతుకమ్మ సంబరాలు పోచంపల్లి మండలంలో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి ఆటపాటలతో పండుగను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మండలంలోని దంతూరు గ్రామంలో బతుకమ్మ పండుగను వైభవంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో దంతూరి సర్పంచ్ గోరు కంటి సువర్ణ రవీందర్ మహిళలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.ఖ



# దుర్గమ్మ ఆలయంలో వేణారెడ్డి పూజలు

పెన్ పహాడ్ అక్టోబర్ 18 (మనం న్యూస్): మండలంలోని లింగాల గ్రామంలోని కనకదుర్గ దేవాలయంలో దేవి శరన్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామానికి విచ్చేసిన సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి సర్పంచి గార్లపాటి స్వర్ణ శ్రీనివాస్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ కేసిరెడ్డి కోటిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పురోహితులు ఇరువంటి సత్యనారాయణ శర్మ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆ దుర్గాదేవి ఆశీస్సులు ఉండాలని,గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరారు అనంతరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ వార్డు సభ్యులు రణపంగ విద్యాసాగర్ సోదరుడు రణపంగ చార్లెస్ కుమారుడు రణపంగ సుశాంత్



## సుశాంత్ కుటుంబానికి పరామర్శ

ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా గృహాన్ని విచ్చేసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు జూకూరు గాంధీ, గార్లపాటి శివారెడ్డి, గార్లపాటి వెంకట్ రెడ్డి,దాచేపల్లి భరత్, రణపంగ దుర్గయ్య, లొడంగి లింగయ్య, ఇంజమురి సోమయ్య పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై పోలీసుల అవగాహన

పెన్ పహాడ్ అక్టోబర్ 18 (మనం న్యూస్):సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని ఎఎస్ఐ రాములు అన్నారు మండల పరిధిలోని అనంతారం గ్రామంలో ఆదివారం యువకులకు సైబర్ నేరాలపై అవగాహన నిర్వహించారు ఈ సందర్భంగా ఎఎస్ఐ మాట్లాడుతూ రోజురోజుకూ సైబర్ మోసాలు పెరుగుతున్నాయని,గుర్తు తెలియని వ్యక్తుల నుండి వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ లు ఎవరికీ చెప్పవద్దని సూచించారు ఏదైనా సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 నంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 కు ఫోన్ చేయాలని తెలిపారు సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని, ఆన్‌లైన్ లో ఉద్యోగాల పేరుతో, లోన్ ల పేరుతో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని య-ువకులకు అవగాహన కల్పించారు ఉన్నారు ఈ కార్యక్రమంలో సిబ్బంది భూపాల్ రెడ్డి,పుట్ట సతీష్, పోడిశెట్టి వెంకన్న, భీమ్ శెట్టి సతీష్,షేక్ చాంద్ పాషా,దామర్ల రమేష్,సాయిరి రమేష్,సాయిరి నరేష్, యశ్వంత్, యువకులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

ఆత్మకూర్ ఎస్ అక్టోబర్ 18, మనం న్యూస్ : మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలను ఆదివారం మహిళలు ఘనంగా నిర్వహించారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తుల్లో వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ,ఆటపాటలతో సందడి చేశారు.గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా,మహిళలంతా



కలిసి సాంప్రదాయబద్ధంగా బతుకమ్మను జరుపుకున్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు,ఐక్యతకు, పూల పండుగ వైభవానికి ఈ వేడుకలు ప్రతీకగా నిలిచాయి. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ పండుగలను ఐకమత్యంతో నిర్వహించుకోవడం అభినందనీయమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

# రంగస్థలానికి ప్రాణం పోసిన నటుడు శంకర్ గౌడ్

## -మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

వనపర్తి అక్టోబర్ 19 (మనం ప్రతినిధి) : తన నటనతో ఐదు దశాబ్దాలుగా పాలమూరు రంగస్థలానికి ప్రాణం పోసిన గొప్ప కళాకారుడు పబ్బ శంకర్ గౌడ్ అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ప్రముఖ రంగస్థల కళాకారుడు, సీనియర్ నటుడు స్వర్గీయ పబ్బ శంకర్ గౌడ్ సంస్మరణ సభ ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని లక్ష్మీనగర్ కాలనీలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ శంకర్ గౌడ్ ఐదు దశాబ్దాలకు పైగా పౌరాణిక, జానపద, చారిత్రక, సాంఘిక నాటకాల్లో విభిన్న పాత్రలు పోషించి ప్రేక్షకులను మెప్పించారు. ఆయన పోషించిన శ్రీకృష్ణుడు, దుర్యోధనుడు, బిల్వమంగళుడు, భారత వీరుడు వంటి పాత్రలు ఆయనకు ఎనలేని గుర్తింపు తెచ్చాయి. సినిమా రంగంలో శిక్షణ తీసుకుని పలు సినిమాలు, టీవీ సీరియల్స్ లోనూ నటించారు.

# సాయిసన్నిధిలో వైభవంగా దుర్గాదేవి అవతార వేడుకలు

## 108 కలశాలతో సాయినాథులకు సుగంధ చందనాభిషేకం

### నవదుర్గా హోమం, కుంకుమార్చన, సువాసిని పూజలతో ఆధ్యాత్మిక శోభ

దేవరకొండ అక్టోబర్18(మనం న్యూస్) : శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆదివారం (18-10-2026) శ్రీ సాయిసన్నిధిలో శ్రీ దుర్గాదేవి అవతార వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. అమ్మవారి అనుగ్రహం కోసం నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమాలు భక్తులను ఆధ్యాత్మిక పారవశ్యంలో ముంచెత్తాయి. అదే విధంగా శ్రీ సాయినాథుల వారి 108వ పుణ్యతిథి (సమాధి) ఉత్సవాలను పురస్కరించుకుని ప్రత్యేక పూజా



కార్యక్రమాలు కన్నులపండువగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ దుర్గాదేవి అవతారానికి విశేష పూజలు నిర్వహించడంతో పాటు నవదుర్గా హోమం, కుంకుమార్చన కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా చేపట్టారు. వేదమంత్రాల నడుమ నిర్వహించిన హోమ కార్యక్రమాలతో సాయిసన్నిధి ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సకల శుభాలు కలగాలని ప్రార్థించారు. శ్రీ సాయినాథుల వారి 108వ పుణ్యతిథి ఉత్సవాల్లో భాగంగా 108 కలశాలతో సుగంధ చందనాభిషేకాన్ని అత్యంత భక్తిభావంతో నిర్వహించారు. సుగంధభరితమైన చందనంతో స్వామివారికి అభిషేకం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం నిర్వహించిన సువాసిని పూజా కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో సాగాయి. శరన్నవరాత్రుల సందర్భంగా రోజుకో విశేష అవతారంలో అమ్మవారిని అలంకరించి పూజలు నిర్వహించడం భక్తుల్లో విశేష భక్తిభావాన్ని నింపుతోంది. దుర్గాదేవి ఆరాధనలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు సాయిసన్నిధిలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని, శ్రీ సాయినాథుల వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

శ్రీ దుర్గాదేవి అవతార వేడుకలు, నవదుర్గా హోమం, కుంకుమార్చన, 108 కలశాలతో సుగంధ చందనాభిషేకం, సువాసిని పూజలతో ఆదివారం శ్రీ సాయిసన్నిధి భక్తి, ఆధ్యాత్మికతకు నిలయంగా మారింది. భక్తుల జయజయధ్వానాలు, పూజా కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.



# సాయి బాలాజీ టౌన్‌షిప్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ

నల్లగొండ, అక్టోబర్ 18, మనం న్యూస్ : నల్లగొండ పట్టణంలోని చర్లపల్లిలో గల సాయిబాలాజి టౌన్‌షిప్‌లో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాలనీ మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మను అందంగా పేర్చి కాలనీ కమిటీ హాల్ వద్ద ఆడిపాడారు. అశ్వయుజ మాసంలో దుర్గాష్టమి రోజున చివరి రోజు సద్దుల బతుకమ్మ కావడంతో మహిళలు అర్ధరాత్రి వరకు ఉత్సాహంగా బతుకమ్మ పాటలకు డ్యాన్సులు వేశారు. అనంతరం బతుకమ్మలను చర్లపల్లి చెరువులో నిమజ్జనం చేశారు. బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న మహిళలకు కాలనీ వాసి కోన సత్యనారాయణ, ఆయన తండ్రి జ్ఞాపకార్థం ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.